## ఎండల్లో వడగళ్ళ వాన

తిరుమల, మే 2 ప్రభాతవార్తప్రతినిధి:



వేసవిలో మండుతున్న ఎండలకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొండపై ఉష్ణోగ్రతలు 43డిగ్రీలవరకు నవెూదవుతోంది. గురువారం ఉదయం నుండి సూర్యుడు తీక్షణంగా ప్రభావం చూపినా మధ్యాహ్నం 12.30గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. వడగళ్ళ వర్షం కురిసింది. మోస్తరుగా కురిసిన వర్షంతో భక్తులు వానలో తడుస్తూనే సంతోషం చెందారు.

# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## కాణిపాకంలో
# గాలీవాన బీభత్సం

### నేలకూలిన చలువ పందిళ్ళు : భక్తుల ఇక్కట్లు



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం పరిసరాల్లో గురువారం కురిసిన భారీ పెనుగాలులతో కూడిన వర్షం భీభత్సం సృష్టించింది. గురువారం సాయంత్రం కాణిపాకం పరిసర ప్రాంతాల్లో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు, భారీ పెనుగాలలతోకూడిన వర్షంకురిసింది. సుమారుగంటపాటు భారీ వర్షం కురిసింది. దీనితో ప్రధాన ఆలయంలో వరదనీరు చేరింది. దీనితో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే ప్రస్తుత వేసవి సందర్భంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన చలువపందిళ్ళు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇనుప స్థంభాలకు కట్టిన గ్రీన్ మ్యాట్ పూర్తిగా పెనుగాలలకు కొట్టుకుపోయాయి.అలాగే మణికంఠేశ్వరాలయం ముందు వున్న పార్క్‌లో చెట్టు విరిగిపడ్డాయి. పెనుగాలులతో కూడిన వర్షం కారణంగా కాణిపాకం ఆలయ దర్శనార్థం వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదిలా వుండగా వర్షం సందర్భంగా కాణిపాకం పరిసర ప్రాంతాలలో వీచిన పెనుగాలులతో రైతులు సాగు చేస్తున్న మామిడి పంట నేలరాలింది. మామిడి తోటల్లో టన్నుల కొద్ది మామిడి కాయలు నేలరాలడంతో లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. ఈఏడాది పలు రకాల కారణాలతో పంట దిగుబడి అంతంత మాత్రంగా వుండగా వున్న పంట కూడా పక్వ దశకు వస్తున్న సమయంలో పెనుగాలులకు నేలరాలడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే వర్షం సందర్భంగా వీచిన పెనుగాలుల కారణంగా మండలంలో ఐరాల మండలంలోని పలు ప్రాంతాలలో రైతు సాగు చేస్తున్న పలు పంటలు దెబ్బతిన్నాయి.

# అరాచకులను సాగనంపండి

### చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత - దామాషా ప్రకారం ఉపకులాలకు నిధుల విడుదల

### ఉత్సాహంగా యువతతో నారా లోకేష్ యువగళం





చంద్రగిరి, మే 2 ప్రభాతవార్త:
చంద్రగిరి నియోజకవర్గ ప్రజల విశ్వాసాన్ని నా గుండెల్లో దాచుకుంటాననీ, నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యతగా తీసుకుంటానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మండల పరిధిలోని అగరాల సమీపంలో గురువారం నారా లోకేష్ యువగళం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యువతతో ముఖాముఖీ మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం ఉప కులాలకు నిలిపివేసిన ప్రోత్సాహకాలను తిరిగి పునరుద్ధరించడంలో చొరవ తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన లోకేష్ ధామాషా ప్రకారం ఉప కులాలకు నిధులను విడుదల చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో ఇసుక, సిమెంట్, స్టీల్ ధరలు ఆకాన్నంటుతున్నందున నిరుద్యోగ కుటుంబాలకు, నిరుపేదలకు తమ ప్రభుత్వం ఇల్లుకట్టించి తాళం మీ చేతికి అందిస్తామన్నారు. ఔట్‌సోర్సింగ్ నియామకాలపై విధివిధానాలను పరిశీలించి సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. వైసిపి దుర్మార్గ పాలనలో చంద్రగిరి నియోజకవర్గం గంజాయి వనంగా మారిందన్నారు. గంజాయి మహమ్మారి కారణంగా వేలాది కుటుంబాలలో యువత గంజాయికి బానిసలయ్యారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాదయాత్రలో ఓ తల్లి తన వద్దకు వచ్చి వైసిపికి చెందిన వారు తన పెద్దకుమార్తెనుగంజాయికి బానిసను చేసి 45 రోజులు లైంగికదాడికి పాల్పడినట్లు కన్నీటిపర్యంతమవుతూ చెప్పిందన్నారు. చంద్రగిరిలో చెవిలో పువ్వు చెవిరెడ్డిని, పుంగనూరులో పాపాల పెద్దిరెడ్డిని సాగానంపాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నాని, ఎంపి అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పులివర్తి మాట్లాడుతూ 2014 నుండి 2024 వరకు ఎంఎల్‌ఏగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కేవలం దోపిడీకి పాల్పడుతూ 5 వేల కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. 6 మండలాలలోని ప్రకృతి సంపదను దోచుకున్నట్లు ఆరోపించిన ఆయన అడవుల్లో ఎర్రచందనం ఖాళీ చేశారన్నారు. రామచంద్రాపురం మండలంలో 5 హెక్టార్లకు మైన్స్ నుండి అనుమతులు పొందిన చెవిరెడ్డి వర్గం 15 హెక్టార్లలో మైనింగ్ నిర్వహించి వేల కోట్లు కొల్లగొట్టారన్నారు. అదేవిధంగా ఎంపి దగ్గుమల్ల ప్రసాదరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ పరిస్థితులను గమనించానన్నారు. వైసిపి ప్రభుత్వ దుశ్చర్యలతో కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. కేంద్రం అమలు చేస్తున్న ఆత్మనిర్భర్ భారత్ పథకం ద్వారా యువత సొంతంగా పరిశ్రమలను ఏర్పాటు చేయవచ్చన్నారు.

## భారీగా కర్నాటక మద్యం పట్టివేత
### -ముగ్గురి అరెస్ట్ : మరో ముగ్గురు పరారీ



తవణంపల్లె, మే 2 ప్రభాతవార్త:
సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లు ప్రలోభపెట్టడానికి అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యంను బుధవారం స్థానిక పోలీసులు పట్టుకున్నారు, ఈ సందర్భంగా ముగ్గురు వ్యకు_లను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించగా, అధికార వైకాపా పార్టీకి చెందిన ఓ ముఖ్య నాయకుడితో పాటు మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో వున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. స్థానిక ఎస్పై బివి.సుధాకర్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మండలంలోని గాజులపల్లె-సరకల్లు రోడ్డులోని ఉప్పాంక సబ్‌స్టేషన్ వద్ద తమ సిబ్బందితో కలసి వా హనాలు తనికీ చేస్తుండగా గాజులపల్లె వైపు నుండి సరకల్లుకు ట్రాక్టర్‌లో అక్రమంగా 165 కేసుల కర్నాటక మద్యంను తరలిస్తుండగా గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మద్యంతో పాటు ట్రాక్టర్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు మణి, మధు అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించగా, ఒక మైనర్ బాలుడిని అరెస్ట్ చేసి తిరుపతిలోని బాలనేరస్థుల కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. అలాగే కేసులో నిందితులు సరకల్లు హరికృష్ణారెడ్డితో పాటు మరో ఇద్దరు నిందితులు పరారీలో వున్నట్లు ఎస్పై సుధాకర్‌రెడ్డి తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ సుమారు 6.50 లక్షల రూపాయలు వుంటుందని ఎస్పై చెప్పారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కారును ఢీకొన్న ఆర్టీసి బస్సు




ఏర్పేడు, మే 2 ప్రభాతవార్త
మండలంలోని మేర్లపాక గ్రామం క్రాస్ రోడ్డు హైవే రోడ్డుపై తమిళనాడుకి చెందిన ఆర్టీసి బస్సు కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. స్థానిక సిఐ శ్రీరామ శ్రీనివాస్ కథనం మేరకు మేర్లపాక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా, ముంబయిలోని చెన్నైమెక్ లాడ్జ్ ఫార్మా కంపెనీలో చీఫ్ ఫైనాన్సి యల్ అడ్వైజర్‌గా పనిచేస్తున్న లలిత్ కుమార్ సింగాల్ (57), అతని భార్య అంజూసింగాల్(52) ఈప్రమాదంలో తీవ్ర గాయపడ్డారు. వీరిద్దరు తిరుపతిలోని నారాయణాద్రి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కారు డ్రైవర్ వివరాలు తెలియ రాలేదు. వీరు తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో భాగంగా చెన్నై చేరుకొని అక్కడి నుంచి ముంబైకి విమానంలో వెళ్లేందుకు వీరు తిరుపతి నుంచి శ్రీకాళహస్తి మార్గంగా చెన్నైకి వెళ్లేందుకు కారులో వస్తుండగా, చెన్నై ఆర్టీసికి చెందిన బస్సు శ్రీకాళహస్తి నుంచి తిరుపతి మార్గంగా వేగంగా వస్తూ మేర్లపాక వద్ద వీరి కారును ఢీకొంది. కేసు నమోదు చేసి మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు సిఐ శ్రీరామశ్రీనివాస్ తెలిపారు. వీరి కుమారుడు రాకేష్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈవిషయం తెలిసిన అతను తన స్నేహితుడైన బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న మనిషారెడ్డికి సమాచారం చేరవేశారు. నేను ప్రమాద స్థలంలోకి రావాలంటే సమయం పడుతుంది కాబట్టి అక్కడ జరగవలసిన క్రతువులకు నీవే భాధ్యత వహించి మృత దేహాలను బాక్సుల్లో ఢిల్లీకి చేరే విధంగా భాధ్యత వహించమని తెలిపినట్లు సమాచారం.

## పోలింగ్ కేంద్రాలలో
# సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

### జిల్లా ఎన్నికల అధికారి



కళాక్షేత్రంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్

చిత్తూరు,మే 2,ప్రభాతవార్త:
పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో గురువారం ఉదయం ఎన్నికలసాధారణ పరిశీలకులు ఎం.డి.సాదిక్ అలామ్,కైలాస్ వాంఖడే, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీతో కలసి ఈ నెల 13న పోలింగ్ రోజున సూక్ష్మ పరిశీలకులు నిర్వహించే విధులకు సంబం టదించి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికలు స్వేచ్ఛగా,సజావుగానిర్వహణ తీరును పరిశీలకులు పరిశీలించా లన్నారు.ఓటింగ్ శాతం గతంలో తక్కువగాను లేదా ఎక్కువగా ఓటింగ్ శాతం కలిగిన వివిధ సంఘటనలకు సంబంధించి జిల్లాలో 425 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల కమీషన్ ఉత్తర్వులు మేరకు ప్రతి క్రిటికల్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్,నిరంతరం విడియోగ్రాఫి ఏర్పాటులతోపాటుసూక్ష్మపరిశీలకులనునియమిస్తారన్నారు.అలాగే సూక్ష్మ పరిశీలకులకు నియోజకవర్గల వారిగా విధుల కేటాయింపు జరిగింద న్నారు.ఈ నెల 11న సాయంత్రంసూక్ష్మ పరిశీలకులకు ఏ మండలం,ఏ గ్రామంలో నియమించరన్న సమాచారం అందిస్తామన్నారు.12న ఉదయం 7 గంటలకు సూక్ష్మ పరిశీలకు సబంధించిన ఆర్ఓకు రిపోర్టు చేయాలన్నారు. అలాగే సూక్ష్మ పరిశీలకులు వారి విధులు, బాధ్యతలకు సంబందించి 18 అంశాలను పరిశీలించి అవగాహన తెచ్చుకోవాలని,13న 18అంశాలపై రిపోర్టులను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసిన కౌంటర్లలో అందించాలన్నారు. సూక్ష్మ పరిశీలకులు చేసే ప్రతి అంశాన్ని సాధారణ పరిశీలకులు పరిశీలిస్తుంటారన్నారు.అలాగే 14వ తేది సూక్ష్మ పరిశీలకులు సాధారణ పరిశీలకులకు అందుబాటులో ఉండాలన్నారు.జిడి నెల్లూరు,నగరి అసంబ్లీ నియోజకవర్గల సాధారణ పరిశీలకులు కైలిస్‌వాంఖడే మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకులు వారి విధులు,బాధ్యతల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వహాక నోడల్ అధికారి ఎస్‌కే.రబ్బానీ బాషా,లీడ్ బ్యాంక్ మానేజర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

తిరుచానూరు, మే 2 ప్రభాతవార్త:
గురువారం తిరుపతి, చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న పీవో, ఏపీవో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వెంకటగిరి అసెంబ్లీనియోజకవర్గంలో విశ్వోదయ డిగ్రీ కళాశాలలో, సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని గోకులకృష్ణ ఇంజనీరింగ్ కళాశాల నందలి పీవో, ఏపీవో శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ఎన్నికలు 2024 లోక్ సభ శాసన సభ ఎన్నికల నిర్వహణలో పీవోల పాత్ర చాలా కీలకమని, ఎప్పటికప్పుడు ఎన్నికలు కొత్తగా చూడాలని పీవో హ్యాండ్ బుక్ చదివి పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడు ఎన్నికల నిర్వహణ సులువు అవుతుందన్నారు. ఇప్పుడు మనమందరం కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలో విధులు నిర్వర్తిస్తున్నామని, అత్యంత బాధ్యతగా పని చేయాలని ఎన్నికల విధుల్లో పాల్గొనడం ఒక గొప్ప పవిత్ర బాధ్యతగా భావించాలని అన్నారు. ఈవీఎం వాడకంపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, నిర్దేశిత పత్రాల్లో వివరాల నమోదు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పేపరు సీలింగ్ ప్యాకింగ్ వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమంలో పూర్తిగా తెలుసుకోవాలన్నారు. పోలింగ్ దినం రోజు 2 గంటలకు ఒకసారి ఇచ్చే రిపోర్టు సకాలంలో అందే లాగ సెక్టార్ అధికారికి ఎప్పటికప్పుడు సమాచారం అందేలా చూడాలని 17సీ డేటా పక్కాగా ఉండాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సామగ్రి, ఈవీఎంలు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఇవ్వబడతాయని వాటిని చెక్ లిస్టు మేరకు సరిచూసుకోవాలని అన్నారు. అలాగే పోలింగ్‌పార్టీ 1ప్లస్5 ఉంటారని, సదరు పోలింగ్ అధికారులకు కనీస వసతులు ఏర్పాట్లు సంబంధిత సెక్టార్ అధికారులు, బీఎల్‌వోలు చూడాలని తెలిపారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో ఈ ప్రక్రియను ఉదయం 6.30 గంటల లోపు పూర్తి చేయాలన్నారు. మాక్‌పోల్ జరపకుండా పోలింగ్ ప్రారంభించకూడదని ఉదయం 7 గంటల కల్లా పోలింగ్ ప్రారంభించాలన్నారు. పీవో డైరీ, పీవో రిపోర్టు ఇతర పత్రాలు ఎప్పటికప్పుడు పీవోలు నమోదు చేయాలని సూచించారు. పోలింగ్‌కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత సెక్టార్ అధికారికి, రిటర్నింగ్ అధికారికి తెలియ జేయాలన్నారు. విధులు కేటాయించబడిన పీవోలు, ఏపీవోలు, ఇతర పోలింగ్ సిబ్బంది పోలింగ్‌కేంద్రానికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఈవీఎంలను పోలింగ్ సామగ్రిని తీసుకెళ్లేటప్పటి నుంచి తిరిగి ఈవీఎంలను రిసెప్షన్ కేంద్రంలో అప్పగించే వరకు బాధ్యతగా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట అసెంబ్లీనియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చంద్రముని, శిక్షణ పొందుతున్న పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.



## బ్యాంకుల వద్ద బారులు తీరిన పింఛనుదారులు

కుప్పంరూరల్, మే 2 ప్రభాతవార్త



కుప్పం పట్టణంలోని బ్యాంకుల వద్ద పింఛనుదారులు బారులు తీరి కన్పించారు. మే నెలకు సంబంధించి ప్రభుత్వం పింఛన్ల నగదును బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొన్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో బుధవారం కుప్పం పట్టణంలోని పలు బ్యాంకులు పింఛనుదారులతో కిటకిటలాడుతూ కన్పించాయి. మండలంలో కుప్పం మున్సిపల్, మండల పరిధిలో మొత్తం 14758మంది పింఛను లబ్దిదారులు ఉన్నారు. వీరిలో బ్యాంకు ఖాతాలు కలిగిన 10763మంది ఉన్నారు. వీరంతా బ్యాంకులనుంచి నగదు విత్‌డ్రా చేసుకునేందుకు వచ్చారు. బ్యాంకు ఖాతాలు లేని 3995మందికి నేరుగా పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. 3.22కోట్లు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ కానుండగా 1.20కోట్లు లబ్దిదారులకు నేరుగా పంపిణీ చేయనున్నారు.

## ద్రవిడ తాత్కాలిక మహిళా ఉద్యోగిపై కేసు నమోదు

కుప్పం, మే 2 ప్రభాతవార్త

కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో తాత్కాలిక మహిళా ఉద్యోగిగా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి అలియాస్ రెడ్డెమ్మపై గుడుపల్లె పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 16వతేది అటెండరుగా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి నాన్ టీచింగ్ ఉద్యోగుల పట్ల దురుసుగా వ్యవహరించడంతో పాటు నోటికి వచ్చినట్లు దుర్భాషలాడి దాడి చేసిందని వర్సిటీలో పనిచేస్తున్న ఇతర తాత్కాలిక ఉద్యోగులు అదే రోజు గుడుపల్లె పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై గుడుపల్లె పోలీసులు సెక్షన్ 323,506,ఐపిసి 156(3)సిఆర్‌పిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై విచారించి తగు నివేదిక అందించాలని ద్రవిడ వర్సిటీ రిజిస్ట్రార్‌ను కుప్పం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఆదేశించినట్లు సమాచారం.

## చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరిన వైకాపా నేత ఫైరోజ్

కుప్పం, మే 2 ప్రభాతవార్త



కుప్పం పట్టణంకు చెందిన ప్రముఖ మైనార్టీ, వైఎస్సార్సీ నాయకుడు ఎస్‌డి ఫైరోజ్ గురువారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో వైకాపాను వీడి తెదేపాలో చేరారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు అధ్వర్యంలో ఫైరోజ్ చంద్రబాబును కలిశారు. ఈసందర్భంగా చంద్రబాబు పార్టీ క ండువా కప్పి ఫైరోజ్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. మైనార్టీ నేతలు జాకీర్, సర్దార్, అన్సర్‌లు పాల్గొన్నారు. గతంలో కూడా ఫైరోజ్ తెదేపా కుప్పం టౌన్ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం ఆయన వైకాపాలో చేరి మరలా సొంతగూటికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఫైరోజ్ మాట్లాడుతూ కుప్పం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని భావించి తెదేపాలో చేరినట్లు తెలిపారు.

## కుప్పం ప్రజలు బాగుండాలనేదే చంద్రబాబు తపన



– ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, మే 2 ప్రభాతవార్త

కుప్పం ప్రజలు బాగుండాలనేదే చంద్రబాబు తపన అని ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని టి.సదుమూరు పంచాయతీ సింగారపురంలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 46 వైకాపా కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశంపార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ డా॥ కంచర్ల పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం నియోజకవర్గంలో కులాలకు అతీతంగా బిసిలు ఉండేవారన్నారు. అలాంటి సమయంలో తమ కులం ఓట్లు అధికంగా ఉన్నాయని తెలుసుకున్న చంద్రమౌళి పదేళ్ల క్రితం కుప్పం వచ్చి కులం అనే విషపు చుక్క వేశారన్నారు.35 ఏళ్లుగా ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఏనాడూ కుప్పంలో కులమతాలు, పార్టీలు చూడలేదన్నారు. ఇక్కడి రైతులు, మహిళలు, యువత ఎదగాలనే లక్ష్యంతో ఆయన పనిచేశారన్నారు. డ్వాక్రా సంఘాలు పెట్టి మహిళల్లో ఆర్థికచైతన్యం తెచ్చారన్నారు. కుప్పం లాంటి మారుమూల ప్రాంతంలో 22 ఏళ్ల క్రితం పట్టుబట్టి ఆయన వైద్య కళాశాల తెచ్చారన్నారు. సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, నేతలు సాంబశివం,డా॥వెంకటేష్,శాంతారాం, కాణిపాకం వెంకటేష్, కన్నన్, రామచంద్ర,సంజీవి, బాబు పాల్గొన్నారు.

## అత్తికుప్పంలో పలువురు దేశంలో చేరిక

రామకుప్పం, మే 2 ప్రభాతవార్త

మండలంలోని అత్తికుప్పంకు చెందిన పలువురు వైకాపా కార్యకర్తలు గురువారం తెలుగుదేశంపార్టీలో చేరారు. మాజీ ఎంపిపి ఆంజనేయరెడ్డి వారికి పార్టీ క ండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నేతలు శ్రీరాములురెడ్డి, మహ్మద్ రఫీ, వెంకటరమణ, మంజునాథరెడ్డి, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో ఎస్కే రమణారెడ్డి భేటీ

చౌడేపల్లి, మే 2 ప్రభాతవార్త



ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపులో భాగస్వాములు కావాలని తేదేపా అధినేత నారాచంద్రబాబు నాయుడుసూచించినట్లు బోయ కొండమాజీ ఛైర్మన్,పురాతన దేవాల యాల పునర్నిర్మాణదాత ఎస్కేవెంకట్రమణారెడ్డి తెలిపారు. ఈమేరకు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తన తనయుడు రాజశేఖ ర్‌రెడ్డితో వెళ్ళి నారా చంద్రబాబు నాయుడునుకలిశామన్నారు.

## కాగతి దాడిలో ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : రెడ్డెప్ప

చౌడేపల్లి, మే 2 ప్రభాతవార్త

మండలంలోని కాగతి పంచాయతీ అన్నిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన శివపై దాడి చేసిన అగ్రకులాల వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సీ, ఎస్టీ మానటరింగ్ కమిటీ సభ్యుడు బ్యాంకు రెడ్డెప్ప డిమాండ్ చేసారు. పాత కక్షలతో అదే గ్రామానికి చెందిన కొందరు అగ్రకులాల వారు శివపై మూకుమ్మడి దాడిచేసి తీవ్రంగా గాయపరచారని, వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. శెట్టిపేట శంకర, పొదలపల్లి రమణ, యోగానంద, పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభా స్థల పరిశీలన

పలమనేరు టౌన్,మే 2,ప్రభాతవార్త:



పలమనేరులో ఈనెల 4న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బహిరంగ సభకు స్థలాన్ని జిల్లా అడిషనల్ ఎస్పీ ఆరిఫుల్లా ఖాన్,డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి పరిశీలన చేపట్టారు.గురువారం స్థానిక గంగవరం వద్ద హెలిప్యాడ్‌ను పరిశీలించిన వారు అనంతరం పట్టణంలోని ఎంబిటి రోడ్డును పరిశీలించి చేపట్టవలసిన చర్యలపై ఆరాతీశారు.ఈ నెల 4న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలమనేరులో బహిరంగ సభ నిర్వహించే క్రమంలో ఎస్పీఆదేశాల మేరకు అధికారులు హెలి ప్యాడ్ ల్యాండింగ్,ఆయన ప్రయాణించే మార్గాలతో పాటు బహిరంగ సభ నిర్వహించేప్రాంతాలనుపరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేడా.వెంకటేగౌడ, సిఐలు చంద్రశేఖర్, చిన్న గోవిందు,ఎస్ఐలు సహదేవి,శివశంకర్‌లు పాల్గొన్నారు.

## వైభవంగా ధుర్యోధన వధ

పాలసముద్రం,మే 2,ప్రభాతవార్త:



మండలపరిధిలోని ఆముదాల పంచాయితీలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలలో భాగంగా గురువారం ధుర్యోధన వధ ఘట్టం అట్టహాసంగా జరిగింది.ఉదయం పూజల అనంతరం వెంకటేశ్వర నాటక కళామండలి ఆధ్వర్యంలో దుర్యోధనుడి మట్టిబొమ్మను వధించే ఘట్టాన్ని ప్రదర్శించారు.ఆముదాల పంచాయతీ యూత్ భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం అగ్నిగుండ ప్రవేశం చేసి భక్తులు తమ మొక్కులు చెల్లించు కున్నారు.

## పిడుగు పాటుకు కొబ్బరి చెట్టు దగ్ధం

వెదురుకుప్పం, మే 2 ప్రభాతవార్త :



వావిలిచేనులో గురువారం సాయంత్రం పిడుగు పడి కొబ్బరి చెట్టు దగ్ధమైంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలాఉన్నాయి.మండలంలోని తిరుమలయ్య పల్లె పంచాయితీ పరిధిలోని వావిలిచేను గ్రామంలో పెద్ద శబ్ధంతో ఉరుములు, మెరు పులతో కూడిపిడుగుపాటు రావడంతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింద న్నారు. గ్రామంలోని అమరనాధ రెడ్డి ఇంటి సమీపంలోగల కొబ్బరి చెట్టు పై పిడుగు పడి కొబ్బరి చెట్టు మండుకుని దగ్ధమైంది.

## ఉత్సవమూర్తుల ఊరేగింపు

వెదురుకుప్పం, మే 2 ప్రభాతవార్త :



జక్కదొన మహాభారతం వార్షికోత్సవం పురష్కరించుకుని శ్రీకార కొడి అనంతరం ఉత్సవ మూర్తులను గురువారం నంబాలపల్లె, ఒంటిఇండ్లు,బుడ్డారెడ్డి కండిగ, నచ్చుకూరు గ్రామాల్లో ఊరేగింపు చేసిన్నట్లుఆలయ ధర్మకర్త మాధవ నాయుడు తెలిపారు. ఏటా నిర్వహించే వార్షిక ఉత్సవాల్లో భాగంగా భక్తి శ్రద్దలతో శ్రీకారకొడి కార్యక్రమం ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం ఉత్సవ మూర్తులను ఊరే గింపునకు తీసుకువెళ్ళారు.ఆలయ నిర్వహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పార్లమెంట్ కమిటీ కార్యదర్శిగా బెల్లంసతీష్



చిత్తూరురూరల్, మే 2 ప్రభాతవార్త:

చిత్తూరు32వడివిజన్‌కు చెందిన బెల్లంసతీష్‌ను పార్లమెంట్ కమిటీలో కార్యదర్శిగా నియమిస్తూ చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం అధ్యక్షుడు సిఆర్ రాజన్ ఉత్తర్వులు జారీచేసారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కృషిచేస్తానని ఆయన అన్నారు.

## రెండు కేసులు 18 మంది అరెస్టు

సదుం మే 2ప్రబాతవార్త

గత నెల 29న సదుం మండల ప్రచారానికి వచ్చిన బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్‌పై దాడి కేసులో సదుం మండలానికి చెందిన 9 మందిని సదుం పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో బత్తల గురుమూర్తి,(రెడ్డివారిపల్లె), షేక్ఇర్ఫాన్(దిగువజాంద్రపేట),పి.భరత్(దిగువజాంద్రపేట), షేక్ జావిద్(దేవదారు మాకులపల్లె),ఎం.రంగయ్య,(యర్రాతివారిపల్లెఎస్టీకాలనీ),సిబ్బాలఆంజ నేయు లు,బి.మునిరత్నం,ఎల్.వెంకటరమణ(ఎస్.ఎం.పల్లె),ఎస్. అనిల్‌కుమార్(నడిగడ్డ) ఉన్నారు.వీరిని అరెస్టు చేసి తిరుపతి కోర్టుకు తరలించగా వారికి కోర్టు రిమాండ్ విధించింది. వీరిని గురువారం చిత్తూరు సబ్ జైలుకు తరలించారు. అదేవిధంగా పెద్దిరెడ్డివేణుగోపాల్‌రెడ్డిపైజరిగినదాడి కేసులో కె.అనిల్‌కుమార్‌రెడ్డి, పి.వెంకటేష్, పి.విశ్వనాథం,జి.ఓంప్రకాష్,కృష్ణాదుర్గ,బి.వేణుగోపాల్‌రెడ్డి, బి.వెంకటాచలపతి, బి.సుబ్రమ ణ్యం, కె.నవీన్‌కుమార్‌లను అరెస్టు చేసి కోర్టుకు తరలించి అనంతరం చిత్తూరు సబ్‌జైలుకు తరలించారు. ఇవి కాకుండా మరో రెండు కేసులు ఉండగా అన్నికేసులకు కలిపి త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు..!

ఎంపిటీసీతో సహా కీలక వైకాపా నేతల చేరిక

గంగవరం, మే 2, ప్రభాతవార్త :



వైసీపీ నుండి టిడిపిలోకి రోజు రోజుకు భారీగా వలసలు కొనసాగుతున్నాయి. మాజీమంత్రి అమరనాథరెడ్డి సమక్షంలో ఎంపిటీసీతో సహాపలువురు కీలక నేతలు వైసీపీ నుండి టిడిపిలోకి చేరారు. గురువారంగంగవరం పంచాయతీ గంగవరం 3కి చెందిన వైసీపీ ఎంపిటీసీ కేశవులు,పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్,వికోట మండలంతోటకనుమ పంచాయతీ వైసీపీ కన్వీనర్ ఎంఆర్ వేణుగోపాల్‌రెడ్డి,పలమనేరుకు చెందినజేఎప్‌టిమండీయజమాని,మాజీ సదర్ జాఫర్, లారీవర్కర్స్ అండ్ఓనర్స్ అసోసియేషన్‌అధ్యక్షుడుజిలానీ అతని అను చరులు అమరనాథరెడ్డి సమక్షంలో వైసీపీనివీడిటిడిపిలో చేరారు.ఈ కార్యక్ర మంలోటిడిపి నాయకులుఆర్వీబాలాజీ, విష్ణువర్ధన్‌రెడ్డి, గంగవరం,వికోట మండలాలఅధ్యక్షులు సోమశేఖర్‌గౌడు, రంగనాథ్,ప్రధానకార్యదర్శి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జిల్లామైనార్టీ అధ్యక్షుడుఖాజాఫీర్,ఆర్బీసీకుట్టి,నాగరాజు,గిరిబాబు, చిట్టిబాబు, సుబ్రమణ్యం గౌడు తదితరులు పాల్గొన్నారు.

## రాజనాలబండ దేవరెడ్డు మృతి

చౌడేపల్లి, మే 2 ప్రభాతవార్త



సత్యప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండకు చెందిన దేవరెడ్డు మృతి చెందింది.ఈమేరకు దేవరెడ్డుకు స్థానికులు సాంప్రదాయ పద్ధతులతో అంత్యక్రి యలు నిర్వహించారు. రాజనాబండ తిరుణాళ్ళలో దేవరెడ్డు విన్యాసాలు హైలెట్ నిలుస్తాయి. రాష్ట్రంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో జరిగే జాతరలు, దేవుళ్ళ ఊరేగింపులకు రాజనాలబండ దేవరెడ్డును తీసుకెళ్ళేవారు.దాదాపు 18యేళ్ళ వయస్సున్న ఎద్దు గత నెలరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. చుట్టుపక్కల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి దేవరెడ్డు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

రామకుప్పం, మే 2 ప్రభాతవార్త

కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. వీర్నమలకు చెందిన కనకరాజు 12 కర్ణాటకకు చెందిన బీరు బాటిళ్లను టువీలర్‌లో తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. నిందితుడ్ని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## అభిషై కీర్తన్‌పాల్‌కు అభినందనలు

కోట, మే 2 ప్రభాతవార్త



కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇసిఇ చదువుతున్న పిఓ క్యాడెట్ అభిషై కీర్తన్‌పాల్‌ను ఏపీ డైరెక్టరేట్ డిడిజి ఎయిర్‌కమాండర్ వి.ఎం.రెడ్డి, డిజిఎన్‌సిసి లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్‌పాల్ సింగ్‌లు అభినందించారు. గణతంత్ర దినోత్సవంలో అభిషై కీర్తన్‌పాల్ చక్కని ప్రతిభ కనబరిచినందుకు వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో, ఎన్‌సిసి కార్యక్రమాల్లో దేశస్థాయిలో ఎన్‌బికెఆర్ కీర్తి ప్రతిష్టలను నిలబెడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఓటరు చీటీలు

కోట, మే 2 ప్రభాతవార్త

అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని రకా లుగా సమాయత్తం అవుతోంది. పోలింగ్‌శాతం పెంచడంతో పాటు ఓటర్లు స్వేచ్ఛా యుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా సిద్ధం చేస్తున్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ప్రత్యేకంగా ఓటరుసమాచార చీటీలుపంపిణీ చేస్తున్నారు. పోలింగ్ కేంద్రం సమాచారంతో ముద్రించిన చీటీలతో ఓటరు నేరుగా వెళ్లి ఓటు వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికలప్రక్రియకుఏర్పాట్లు శరవేగంగా జరుగు తున్నాయి.మే13నపోలింగ్‌జరగనుండగా ఇప్పటికే ఇవిఎంలు, పోలింగ్ సిబ్బంది, అధికారులనియామకం,శిక్షణతదితరఏర్పాట్లుపూర్తయ్యాయి. జిల్లాలో తుదిఓటరు జాబితాకూడా ప్రకటించారు.ఓటర్లు ఓటు హక్కు వినియోగాన్ని సులభ తరం చేసేలా ఓటరు సమాచార చీటీల పంపిణీని ప్రారంభించారు. గ్రామాల వారీగా బిఎల్‌ఓలు ఇప్పటికే ఈకార్యక్రమాన్ని పూర్తిచేస్తున్నారు.

## మద్యం అక్రమ రవాణాపై పూర్తిస్థాయి దర్యాప్తు

– ఎక్కడికి తరలిస్తున్నారో తర్వాత చెబుతాం – సెబ్ అధికారులు

తడ, మే 2 ప్రభాతవార్త



ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లోని తడ వద్ద బుధవారం పట్టుబడిన పాండిచ్చేరి మద్యం కేసులో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి ఈ సరుకు ఎక్కడికి తరలిపోతుందో చెబుతామని సెబ్ అధికారులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా పట్టుకున్న 300 కేసుల మద్యంను చెక్‌పోస్టు అధికారులు సూళ్లూరుపేటలోని సెబ్ అధికారులకుఅప్పగించారు. పాండిచ్చేరి నుంచి నెల్లూరు వైపు తరలిపోతున్న మినీ లారీని స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ ఫిరోజ్‌ను మీడియా ముందు హాజరుపరిచారు. సెబ్ సిఐ కె.సోమయ్య మాట్లాడుతూ మొత్తం పట్టుబడిన మద్యం విలువ మన రాష్ట్రంలో అయితే రూ.18 లక్షల దాకా ఉంటుందన్నారు. ప్రస్తుతానికి తాము నిందితుడు ఫిరోజ్‌ను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఆయన చెప్పారు. ఈసరుకును ఆంధ్రా వైపు రవాణాకు పంపించిన తమిళ నాడులోని స్వామినాథన్, శరవణన్‌ల పేర్లు బయటపడ్డాయని, అయితే ఎన్నికల సమయాన ఏ ప్రాంతానికి ఈ సరుకు వెళుతుందోనన్నది పూర్తిస్థాయి దర్యాప్తులో వివరిస్తామని చెప్పారు. తడ మండలం భీములవారిపాలెం వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల తనిఖీ కేంద్రంలో సెబ్ అధికారులు తనిఖీ చేస్తుండగా ఈ మద్యం పట్టుబడింది. మూడు షిఫ్టులతో ఇక్కడ అధికారులు డ్యూటీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా తమిళనాడు వైపు నుంచి ఆంధ్రాలోకి ప్రవేశించే వాహనాలను నిశితంగా తనిఖీ చేస్తున్నారు. తడ మండలం కారూరు మార్గంలో వాహనాలు తరలి వెళ్లకుండా ఆ మలుపు వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేయడం వల్ల పలు వాహనాలు ఇక్కడ ఆగక తప్పడం లేదు. గురువారం తెల్లవారుజామున కూడా ఒక వాహనంలో తమిళనాడు నుంచి వస్తున్న ఇద్దరిని మద్యం బాటిళ్లతో పట్టుకున్నారు.పాండిచ్చేరి మద్యంకేసులో విధుల్లో ఉన్న చెక్‌పోస్టు సెబ్ సిఐ రమేష్‌బాబు, ఎస్ఐ శ్రీధర్, కానిస్టేబుల్ షేక్ రఫీలు ఈ సరుకును గుర్తించడంతో పాటు ఒత్తిడికి గురికాకుండా ఉన్నతాధికారులకు సమాచారం అందించి శభాష్ అనిపించుకున్నారు.

## జగన్మోహన్ రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దు

కురుగొండ్ల లక్ష్మీసాయి ప్రియ

బాలాయపల్లి, మే 2, ప్రభాతవార్త



సిఎం జగన్మోహన్ రెడ్డి మాయ మాటలు నమ్మి ఎవరు మోస పోవద్దని తెలుగుదేశం పార్టీ నియో జకవర్గ నాయకురాలు కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ తెలిపారు. హస్తకావేరి, నాయుడు చెరువు కండ్రిగ, సంఘవరం, చిలమన్నూరు గ్రామాలలో ఆమె పర్యటించారు. తెలుగు యువత నాయకురాలు లక్ష్మిసాయి ప్రియకు చెన్నమనేని గ్రామంలో పూలు చల్లుతూ, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. టిడిపి నేతలు కొర్రపాటి రామచంద్ర నాయుడు, రావి మస్తాన్ నాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్ సింగం శెట్టి భాస్కర రావు, అభిమానులు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను గడప గడపకు వెళ్లి అందజేసి ఎమ్మెల్యే తన తండ్రి కురుగొండ్ల రామకృష్ణను, ఎంపిగా వరప్రసాద్‌లను గెలిపించాలని కోరారు. టిడిపి అధికారంలోకి సూపర్ సిక్స్ పథకాలు, పింఛన్ 4 వేలు, దివ్యాంగులకు 6వేలు, మహిళలకు ఉచిత బస్సు, 3 గ్యాస్ సిలిండర్లు అమలు చేస్తామని తెలిపారు.

## చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి మోసపోవద్దు

నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

వెంకటగిరి టౌన్, మే 2, ప్రభాతవార్త



మాజీ సిఎం చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దని వైసిపి అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి రూరల్ మండలం పాలెం కోట, పాలకొండ సత్రం, సోమ సాని గుంట, కందనాల పాడు తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఎన్నికల సమయంలో అలివికాని హామీలను చంద్రబాబు నాయుడు ఇస్తారని ఎన్నికల అనంతరం గాలికి వదిలి వేస్తారని తెలిపారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెరవేర్చినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు ఇచ్చి ఉంటేనే ఓటు వేయండి అని దైర్యంగా చెప్పే దమ్మున్న నేత జగన్ అని తెలిపారు. సిఎం జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి, సర్వజ్ఞ కుమార్ యాచంద్ర, మస్తాన్ యాదవ్, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీల్లో నగదు సీజ్

పాలసముద్రం, మే 2 ప్రభాతవార్త:

ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.73,88ఏ నగదును పాలసముద్రం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాలసముద్రం మండలం బలిజకండ్రిగ చెక్‌పోస్ట్‌లో పాలసముద్రం ఎస్ఐ భారతి ఆమె బృందాలు వాహనాలు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో తమిళనాడు పల్లిపట్టుకు చెందిన బలరాం అనే వ్యక్తి ఆర్కోపేట నుండి బుల్లోరా వాహనంలో పల్లిపట్టున వైపు వెళ్తుండగా వాహనాన్ని ఆపి ఎస్ఐ భారతి తనిఖీ చేశారు. అతడి వద్దన వాహనంలో రూ.73,880నగదు ఉన్నట్లు గుర్తించారు. డబ్బుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ఆ మొత్తాన్ని ఎస్ఐ స్వాధీనం చేసుకొని ఆ నగదును సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం, నగదు అక్రమంగా తరలించే వారిపై కఠినంగా చర్యలు ఉంటాయన్నారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాంలో వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు

మల్లాం (చిట్టమూరు), మే 2 ప్రభాతవార్త

చిట్టమూరు మండలం మల్లాం–1, మల్లాం–2 క్లస్టర్ పరిధిలో 19 మంది వాలంటీర్లు గురువారంరాజీనామాలు చేసినట్లుఎంపిడిఓ నాగరాజ తెలియజేశారు. రాజీనామాలు చేసిన వారిలో మీజూరు వంశీకృష్ణ, సురేంద్ర, బాబు, వరప్రసాద్, కోటయ్య, చెంగయ్య, రమేష్, వరలక్ష్మి, మత్తయ్య, చెన్నయ్య, శ్రీనివాసులుతో పాటు మల్లాం–2 పరిధిలో కార్తీక్, మణికుమార్, బోడెయ్య, శ్రీనివాసులు, పవన్‌కుమార్, శ్రీవిద్య, మస్తానయ్య, చెంచయ్యలు ఉన్నారని తెలిపారు. అలాగే కోగిలి సచివాలయం పరిధిలో పనబాక శ్రావణి, దాసరి మాధవిలు కూడా తమ రాజీనామా పత్రాలను కార్యాలయానికి అందజేసినట్లు తెలిపారు. మొత్తం 21 మంది వాలంటీర్లు రాజీనామాలను మండల పరిషత్ కార్యాలయంలో అందజేసినట్లు ఈ సందర్భంగా ఎంపీడీవో తెలిపారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో రైతులకు తిప్పలు తప్పవు

– టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నాగార్జున

చిట్టమూరు, మే 2 ప్రభాతవార్త



జగన్‌మోహన్‌రెడ్డికి మరోమారు అవకాశం ఇస్తేల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో రైతులకు అసలు భూమి లేకుండా చేస్తారని గూడూరు నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యల్లసిరి నాగార్జున ప్రజలకు వివరించారు. రైతులు భూమి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూమికి సంబంధించిన ఒరిజినల్ డాకుమెంట్లు ప్రభుత్వం దగ్గరే ఉంచుకొని జిరాక్స్ కాపీలను మాత్రం యజమానులకు ఇస్తారని, అసలు భూమికి ఎవరు వారసులో అర్థం కాని అయోమయ పరిస్థితి ఉందన్నారు. రైతుకు ఏదైనా అవసరం వచ్చినప్పుడు ఆ భూమిని తాకట్టుపెట్టే హక్కు కూడా రైతులకు లేకుండా వైసీపీ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు.

## ఎమ్మెల్సీ డా॥ కంచర్ల సమక్షంలో తెదేపాలో చేరిక

కుప్పంరూరల్, మే 2 ప్రభాతవార్త



మండలంలోని చెక్కునత్తం పంచాయతీ కాలనూరుకు చెందిన ఆరు మైనార్టీ కుటుంబాలు వైకాపాను వీడి ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి, నేతలు కృష్ణమూర్తి, కనకరాజు, వినోద్, వెంకటేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ ప్రవీణ్ కుమార్

వెంకటగిరి టౌన్, మే 2, ప్రభాతవార్త



మే నెల 13వ తేది జరగబోవు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వెంకటగిరిలోని గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును ఆయన పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహించడం అదృష్టంగా భావించా లని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులకు ముందు రోజే పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకోవాలని సూచించారు. ఇంకా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట రిటర్నింగ్ అధికారి ధ్యాన చంద్, సిబ్బంది ఉన్నారు.

## తుఫాన్ సెంటర్ గిరిజనులు వైకాపాలో చేరిక

శ్రీకాళహస్తిరూరల్, మే 2 ప్రభాతవార్త



శ్రీకాళహస్తికి సమీపంలోని తుఫాన్ సెంటర్‌కుచెందిన గిరిజన కుటుంబాలు గురువారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సమక్షంలో వైకాపా సభ్యత్వాన్ని తీసుకున్నారు. శ్రీకాళహస్తి మండలంలోని గంగల పూడి, తుఫాన్‌సెంటర్‌లకు సంబంధించిన 64గిరిజన కుటుంబాలు యానాధి సంఘం నాయకుడు చందమామల కోటయ్య సారథ్యంలో వైకాపా సభ్యత్వం తీసుకున్నారు. పార్టీలో చేరిన వారిలో అరుణ, పి.రజని, రమాదేవి, వెంకటేశు, సుధీర్, కృష్ణయ్య, చెంగల్‌రాయుడు, రవీంద్ర, వెంకటేష్, శుభరత్న, గంగాగౌరి, సూరమ్మ, కంచక్క, లక్ష్మమ్మలతో పాటు వారి అనుచరులు పార్టీలో చేరారు.

## పుణ్యక్షేత్రంలో కాంగ్రెస్ జెండాలు రెపరెప

### విన్నూత్న ప్రచారంతో ముందుకు



శ్రీకాళహస్తి, మే 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 2024 శాసనసభ ఎన్నికల్లు రసవత్తరంగా మారాయి. ఇద్దరు హేమాహేమీలు పోటీ పడుతున్న తరుణంలో నూతనోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జోరు పెంచారు. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్‌పోతుగుంట రాజేష్ నాయుడు నామినేషన్ వేసే నాటికి రాజకీయాలకు కొత్త. అయితే నేడు ఆతని స్టైలే వేరు అన్నట్లు మారింది. వామ పక్షాల మద్దతుతో ముందుకు సాగుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాలు రెప రెప లాడుతున్నాయి. అంతేకాక ఆతని ప్రసంగాలు పలువురిని ఆలోచింపజేస్తుంది. ఇక ఆతని ప్రసంగాలు వింటే తాను వ్యక్తిరీత్యా ఎముకల డాక్టర్ అని అయితే తన ఆదాయం వదలుకొని రాజకీయాల్లోకి వచ్చింది కేవలం మార్పు కోసమని చెబుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నేడు అవినీతి, బంధుప్రీతి పాలన సాగుతుందని, సామాన్యులకు రక్షణ కరువైందని ప్రజలకు వివరిస్తున్నారు. ప్రచారాల్లో తనదైన శైలిలో ప్రజల్ని పలుకుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

### కాంగ్రెస్‌పోటీ ఎవరికి లాభం? ఎవరికి నష్టం?

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ రాజేష్‌నాయుడు ఓ సామాజిక వర్గానికి చెందిన వారు. ఆ సామాజిక వర్గం ఓట్లు గణనీయంగా ఉన్నాయి. అయితే కొందరుపరిశీలకులు రెండు పార్టీల తీరుపై అసంతృప్తిగా ఉన్న ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు చేస్తారని అంచనా కడుతున్నారు. అయితే ఆతని పోటీ ఎవరికి లాభం ఎవరికి నష్టం అనే చర్చ చోటు చేసుకుంది. వామపక్షాల మద్దతు ఉన్న రాజేష్‌నాయుడుకు గణనీయంగా ఓట్లు వచ్చే అవకాశం ఉందని అంచనా కడుతున్నారు. మరి ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## టిడిపిలోకి భారీ చేరికలు

శ్రీకాళహస్తి రూరల్, మే 2 ప్రభాతవార్త



మండలంలోని కలువగుంట, ఈండ్రపల్లి, కాలంపల్లి, రేపల్లె, గొల్లపల్లి, వేలవేడు గ్రామాలకు చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాళహస్తి నియోజక వర్గ ఉమ్మడిపార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి గురువారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాటట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరు ఓ స్ధిర నిర్ణయంతో వైకాపా పార్టీని తరిమికొట్టాలని భావిస్తున్నారన్నారు. వైకాపాను ఇంటికి పంపించాలని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరు సిద్దంగా ఉన్నారన్నారు. గత ఐదేళ్ళుగా ప్రజలందరు వైకాపా ఆరాచకలాతో విసుగెత్తుపోయారన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ది చెందాలంటే అనుభవజ్ఞుడు నారాచంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. అదేవిధంగాతనను కూడా భారీ మోజార్టీతో గెలిపిస్తే తనంటే నిరూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వెంకటసుబ్బారెడ్డి, మాజీ మార్కెటింగ్ కమిటి చెర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, తాటిపర్తి. రవీంద్రనాధ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కామేష్‌యాదవ్, చెలికాం పాపిరెడ్డి, రమేష్‌నాయుడు, ధర్మయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్‌సైకిల్ ప్రమాదంలో గాయాలు



శ్రీకాళహస్తిరూరల్, మే 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం ఎర్రమరెడ్డి పల్లికిచెందిన వైసిపి కార్యకర్త డివిరమణ తన మోటార్‌సైకిల్‌పై పయనిస్తూ ప్రమాదవశాత్తు జారి పడ్డారు. కాలికి తీవ్రమైన గాయమైంది. రమణను శ్రీకాళహస్తి మండలానికిచెందిన నాయకులు పరామర్శించారు. శ్రీకాళహస్తి మండల నాయకుడు మాజీమార్కెట్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, బియ్యపు గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి భానుమూర్తి యాదవ్, చెర్లోపల్లి సచివాలయ కన్వీనర్ మామిళ్ళపల్లి వెంకటేష్‌నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి అంకయ్య తదితరులున్నారు.

## ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి..ఆర్ఓ

తొట్టంబేడు, మే 2 ప్రభాతవార్త



ఎన్నికల విధులను సమర్ధవ ంతంగా నిర్వహిం చాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్. రవిశంకర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని పిఒలు మరియు ఏపిఒలుకు స్ధానిక కాసాగార్డెన్‌లో ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ పిఒలు, ఎపిఒలు సుమారు 700మంది ఎన్నికల అధికారులకు సెక్టార్ అధికారులతో మరియు మాస్టర్ ట్రైనింగ్ అధికారులతో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. పోలింగ్ సమయంలో పాల్గొనే అధికారులకు ఎన్నికల కమిషన్ నియమావళిని తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. కేటాయించి సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి కనీస వసతులు, మ్యాపింగ్ వంటి వివరాలు తెలుసుకోవాలని ఈవీఎంలను ఏవిధంగా వినియోగించాలో పలు అంశాలపై సమగ్రంగా వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించి నిర్వహిస్తుంటారని మ్యాపింగ్‌తో పాటు రూట్‌ప్లాన్ తదితర అంశాలతో సమగ్ర వివరాలను వివరించారు.

## అంగేరి పుల్లయ్యకు మాతృవియోగం

శ్రీకాళహస్తి, మే 2 ప్రభాతవార్త



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరిపు ల్లయ్యకు మాతృవియోగం కలిగింది. పుల్లయ్య మాతృమూర్తి అంగేరి లక్ష్మమ్మ(80) గురువారం తుది శ్వాసవిడిచారు. లక్ష్మమ్మ గత కొంతకా లంగా వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఈక్రమంలో రాజీవ్‌నగర్‌లోని పుల్లయ్య నివాసంలో తుదిశ్వా విడిచారు. లక్ష్మమ్మ మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సాయిలక్ష్మి, జయచంద్ర, ఈశ్వరి, హరినాథ్, సుబ్రమణ్యం, గంధమణి, పెనగడం గురవయ్య, సంక్రాంతి వెంకటయ్య, రాపూరుసుబ్రమణ్యం, వేణు, రాజ, తదితరులతో పాటు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ పోతుగుంటరాజేష్‌నాయుడు విచ్చేసి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ప్రభుత్వ వ్యవహారాల్లో ప్రజలు భాగస్వామ్యం కలిగివుండాలి

### -పూర్వపు స్పెషల్ సిఎస్ డాక్టర్ రమేష్



తిరుపతి, మే 2 ప్రభాతవార్త:

ప్రజలు నిరంతరం ప్రభుత్వ వ్యవహారాలలో భాగస్వామ్యం కలిగి ఉండాలని, పరస్పరం విశ్వాసంపై ఆధారపడిన పౌర సంస్కృతే ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి తోడ్పడుతుందని పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పివి రమేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికోసం ప్రజలు, రాజకీయపార్టీలు కృషి చేయాలన్నారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో తిరుపతిలోని ఓ హోటల్‌లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై చర్చాగోష్టి జరిగింది. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన డాక్టర్ పివి రమేష్ మాట్లాడుతూ ఉన్నతలక్ష్యాలతో సిఎంఎఫ్ఎస్‌ను 2016లో ప్రారంభిస్తే నేడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ విచ్చిన్నం కావడానికి వినియోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తలసరి అప్పు 2.20లక్షలకు చేరి దేశంలోనే అగ్రభాగాన ఉన్నామన్నారు. తలసరి ఆదాయం కంటే ఎక్కువగా ఉందన్నారు. సంపదను సృష్టించడం ద్వారానే ఉపాధి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోగలమన్నారు. రైతుసాధికారిత ద్వారా రైతులకు బహుముఖ ప్రయోజనాలు కల్పించాలని, 2014లో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలు నిష్ప్రయోజమయ్యాయన్నారు. సహజవనరులైన ఇసుక, మైనింగ్, మట్టి, బీచ్‌స్యాండ్ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం, ప్రజాప్రతినిధులే కబ్జాకు గురిచేస్తున్నారన్నారు. ప్రజా సేవకోసం నిస్వార్థంగా పనిచేస్తామంటున్న ఎంఎల్ఎ అభ్యర్థులు 40కోట్లపైగా వెచ్చిస్తున్నారని, ఎంపి అభ్యర్థులు 100కోట్లపైగా వ్యయం చేస్తున్నారన్నారు. రాజనీతి ఆచార్యులు కొండవీటి చిన్నయ్యసూరి, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, హైకోర్టు న్యాయవాది రవితేజ, కోశాధికారి ఇ.ఫల్గుణరెడ్డి తదితరులు సుస్థిరపాలన, ఉపాధి ఉద్యోగావకాశాలు, ప్రజల మధ్య విద్వేషాలకు గల కారణాలను సృష్టించడం వంటివాటిపై ప్రసంగించారు. ఓటర్లు చైతన్యవంతులై నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. మంచి అభ్యర్థులకు ఓటువేయాలన్నారు.

## వార్తకు స్పందన

పాకాల, మే 2, ప్రభాతవార్త

వారపు సంతలో అక్రమ వసూలు పై ప్రభాతవార్త పత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి పాకాల పంచాయితీ ఉన్నతాధికారులు స్పందించి ధరల పట్టిక సూచన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పట్టి సూచిక పై రైతులు చిరు వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టిలో సూచించిన మొత్తమే తమ వద్ద నుంచి వసూలు చేయవల్సిందిగా కోరారు. ఇలాగే డైలీ మార్కెట్‌లో కూడా ధరల పట్టి సూచికను ఏర్పాటు చేసి చిరు వ్యాపారస్తుల దగ్గర నుంచి రోజువారీ గేటు వసూలు చేయవల్సిందిగా చిరు వ్యాపారస్తుల విన్నవించుకుంటున్నారు. పంచాయితీ ఈవో సకాలంలో స్పందించినందుకు చిరు వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైకాపాలోకి భారీ చేరికలు

శ్రీకాళహస్తి మే 2 ప్రభాతవార్త



మండలంలోని గంగలపూడి, రేణిగుంట మండలంలోని క్రిష్ణాపురం శ్రీకాళహస్తి పట్టణంలోని లోబావిగిరిజన కాలనీకి చెందిన సుమారు 64 తెలుగుదేశం పార్టీ కకుటుంబాలు, యానాది సంఘనాయకులు, కార్యకర్తలు, ఎస్‌టిసెల్ అధ్యక్షులు చందమామల కోటయ్య ఆధ్వర్యంలో శాసనసభ్యుడు మధూసూదన్‌రెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వారిని సాధరంగా ఆహ్వానిస్తూ పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు ఎన్నో సేవ కార్యక్రమాలకు ఆకర్షితులై వైకాపా పార్టీలో చేరరన్నారు. 2024 ఎన్నికల్లో బి.మధూసూదన్‌రెడ్డి అఖండ మైజార్టీతో గెలిపించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలాధ్యక్షులు ఉన్నం వాసునాయుడు, ఏర్పేడు మండలాధ్యక్షులు కొనాటి. రమణయ్యయాదవ్, నాగముంతలరమేష్, అద్దూరి వెంకటసుబ్బయ్య, కళత్తూరు. గుండయ్య, నాగరాజు, జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేది ఒక్క తెదేపానే



తొట్టంబేడు, మే 2 ప్రభాతవార్త

నియోజకవర్గం తొట్టంబేడు మండలం లింగమనాయడుపల్లి పంచాయతీలో సమస్యల వెల్లువ ఉందని పంచాయతీలోని ప్రజలు పలువురు రోగాలబారిన పడుతున్నారని దానికి కారణం సమీపంలోని మెగా కంపెనీ డంపింగ్‌యార్డు నుంచి వచ్చే కాలుష్యంతో పాటు ప్రజల రోగాలు బారిన పడి కిడ్నీలు పోగొట్టుకుంటున్నారని మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు అన్నారు. గురువారం లింగమనాయుడుపల్లిలో ఆయన ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు సమస్యలు తెచ్చుకుని ఆస్పత్రుల పాలువుతున్నారని మెగా కంపెనీతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని రెండు రోజుల క్రితం గ్రామస్తులు ధర్నా చేసిన విషయం విదితమే అన్నారు. అనంతరం గ్రామంలో మంచినీటి సమస్య ఉందని దీన్ని వెంటనే పరిష్కరించాలనికోరారు. మరో కొద్దిరోజుల్లో అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడనున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, మునిరాజనాయుడు, యూనిట్ ఇన్‌ఛార్జి, శంకరనాయుడు, గోవర్ధన్ నాయుడు, ఎస్సీ వీకిరణ్‌నాయుడు, సంద్రమధునాయుడు, రిజ్వాన్, సింగమాల సర్పంచ్ మాధవి, ప్రభాకర్‌నాయుడు, వెంకటాచలం, పూడిమునితర్నం, నెలబల్లిసునీల్‌కుమార్, సాలిరాజ, రవినాయుడు, హరినాయుడు, రాజానాయుడు, మల్లిగుంట, శంకర్, పులిచరణ్, బాలసుబ్రమణ్యం, నాయకులు పాల్గొన్నారు.

## తాటిపర్తి పంచాయతీలో అభివృద్ధి పనులు చేయని వైకాపా ప్రభుత్వం

తొట్టంబేడు, మే 2 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలంలోని తాటిపర్తి ఎంపిటిసి పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు అధికారపార్టీ చేయలేదని ఎంపిటిసి చెంచులక్ష్మి భర్త శోభన్‌బాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాటిపర్తి గ్రామం నందు ఎంపిటిసిగా తన భార్య చెంచులక్ష్మి ప్రజాప్రతినిధిగా ఉండేదని అయితే ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి మరియు ఆయన కుటుంబీకులు పాలనతో తాము విసిగి వేసారిపోయామని సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వంలో ఉండలేక బయటకు వచ్చామన్నారు. ఏచిన్న సమస్య వచ్చినా ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డిని లేదా కుటుంబసభ్యులు జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించకుండా మనుషుల్ని తిప్పుకునే వారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము జోక్యం చేసుకుంటేప్రజాప్రతినిధులుగా ఏనాడు గుర్తించలేదన్నారు. వైకాపా ప్రభుత్వంలో గుర్తింపు లేకపోవడంతో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో తాము ఆకర్షితులై నేడు ఉమ్మడికూటమి అభ్యర్థి బొజ్జలసుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో తాను తన భార్య పార్టీలో చేరామని తెలుగుదేశంపార్టీ అధికానేత ఉమ్మడి కూటమి నాయకులతో కలసి ప్రవేశపెట్టి సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాలతో మేనిఫేస్టో ప్రజలకు అనేక విధాలైన సంక్షేమ పథకాలు అందుతాయని తద్వారా ప్రజలు లబ్ది పొందుతారన్నారు. పార్టీ విజయానికి తాము కృషిచేస్తామన్నారు.

# తిరుపతి డివిజన్

## తిరుచానూరులో గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

తిరుచానూరు, మే 2 ప్రభాతవార్త:



తిరుచానూరు గ్రామ పరిధిలోని స్వర్ణముఖి నది పక్కన ఉన్న జనచైతన్య లే అవుట్ వద్ద అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. అక్కడ ఉన్న మామిడి చెట్టుకు ఉరి వేసుకుని ఓ వ్యక్తి మరణించాడు. నలుపు రంగు ప్యాంటు, పసుపు రంగు, చొక్కా ధరించి ఉన్నాడు. గుర్తు పట్టలేని స్థితిలో మృతదేహం ఉంది. ఎవరైనా సమాచారం తెలిస్తే తిరుచానూరు పోలీసులను సంప్రదించాలని కోరారు.

## 5న బ్రాహ్మణ క్షత్రియ వైశ్యుల ఆత్మీయ సమావేశం

తిరుపతి హెల్త్, మే 2, ప్రభాతవార్త



స్థానిక భీమాస్ రెసిడెన్సీలో ఈ నెల 5న ఆదివారం బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాల వారితో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వైకాపా బ్రాహ్మణ నేత భీమాస్ అశోక్ పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఆయా కులాల నాయకులు సిఆర్‌కె శేషగిరిరావు, రాజ్యలక్ష్మి, రుద్రరాజు శ్రీదేవిలు హాజరై మాట్లా డుతూ ఈ సమావేశానికి మూడు కులాలకు చెందిన వారు హాజరుకావాలని కోరారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

### వైసిపి లీగల్ సెల్ విన్నపం

తిరుపతి హెల్త్, మే 2, ప్రభాతవార్త

తిరుపతిలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని వైకాపా లీగల్ సెల్ నాయకులు విజయ్ కుమార్ కోరారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గురువారం వారు మాట్లాడుతూ జరుగుతున్న ప్రచారాలలో భాగంగా గుర్తుతెలియని బయట ప్రాంతాల వ్యక్తులు స్థానికంగా స్టే హోమ్స్‌లలో, గెస్ట్ హౌస్‌లలో హోటల్‌లో స్టే చేసి ఉన్నారని వారిపై నిఘా పెట్టాలన్నారు.

## కేవీబీ పురం మండలంలో తాగునీటికి కష్టాలు

కేవీబీ పురం, మే 2 ప్రభాతవార్త:



కేవీబీ పురంలోని బీసీ కాలనీలో తాగునీటి కష్టాలు ఉన్నాయని ఉన్న చేతి బోరు మరమ్మ తుకు గురైందని, సక్రమంగా నీరు రావడం లేదని పలువురు మహిళలు ఆరోపించారు. తాగునీటి బోరు మరమ్మతులు చేపట్టి తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ గిరి తెలియజేస్తూ బోరు మెకానిక్ అందుబాటులోకి రావడం లేదని ఎంపీడీవో ద్వారా తెలియజేశారు. ఎండలకు బయటకు రాలేక ఇబ్బంది పడుతుంటే ఎక్కడికి వెళ్లి తెచ్చుకోవాలని వారు ఆరోపించారు. లేని పక్షంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని బీసీ కాలనీ గ్రామ ప్రజలు, మహిళలు హెచ్చరించారు.

## 108 వాహనంలో గర్భవతి మృతి

కేవీబీ పురం, మే 2 ప్రభాతవార్త:

మండలంలోని రంగయ్యగుంట పంచాయతీలో గర్భవతి 108 వాహనంలో మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా... మండలంలోని రంగయ్యగుంట పంచాయతీకి చెందిన తిమ్మినాయుడు గుంట గిరిజన కాలనీకి చెందిన చెంచురామయ్య భార్య ఏ.చెల్లెమ్మ(29) గురువారం రాత్రి వాంతులు కావడంతో ఆ రాత్రి 108కి ఫోన్ చేయడంతో సిబ్బంది వెంటనే ఆ వాహనంలో తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందినట్లు సిబ్బంది తెలిపినట్లు తెలిపారు. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలోఉంచారు. ఆ కుటుంబానికి తగు ఆర్థిక సహాయం అందించాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరారు.

## మేమంతా సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విజయపురం, మే 2 ప్రభాతవార్త:



వైసీపీ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ కోసం మేమంతా సిద్ధం కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని మంత్రి రోజా సోదరుడు కుమారస్వామిరెడ్డి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గురువారం మండలంలోని కోసలనగరం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో జంబాడ, పాతార్కాడు, కోసనలరగం పంచాయతీ పరిధిలోని పార్టీ నాయకులు బూత్ స్థాయి నాయకులతో సమీక్షసమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపినాథ్, ఎంపీపీ జమున, ఎంపీటీసీ కన్నెమ్మ, రాజగోపాల్‌యాదవ్, సర్పంచ్ గోపిరాజు, యూత్ కార్యదర్శి దేవా, నాయకులు నారపరాజు, రమేష్, సుబ్బు యాదవ్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వరూప దర్శనంలో శ్రీ కాలభైరవ స్వామి

నగరి, మే 2 ప్రభాతవార్త:



నగరిలో వెలసిన శ్రీ కాలభైరవస్వామి ఆలయంలో విశేష అష్టమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేక అర్చన కార్యక్రమాలు జరిగాయి. భక్తులు తీసు కొచ్చిన ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గురు దక్షిణామూర్తికి విశేష పూజలు

నగరి, మే 2 ప్రభాతవార్త:



నగరిలో ప్రసిద్ధి చెందిన శ్రీ కరకంత స్వామి ఆలయం లో గురు పేర్చి(గురు సంక్రమణ)పూజల సందర్భంగా శ్రీ మేత సమేత దక్షిణామూర్తి స్వామివారికి విశేషమైన అభిషేక, అర్చనలు జరిగాయి. మొదట మూలవరులకు తదుపరి నవగ్రహా మండపంలో స్వామివారికి అటు పిమ్మట అభిషేక మండపంలో ఉత్సవ విగ్రహాలకు విశేషంగా అభిషేకకార్యక్రమాలు మరింత వైభవంగా జరిగాయి. భక్తులు సమర్పించిన సుమారు 100 లీటర్లు పాలతో ప్రత్యేక అభిషేకం జరిగాయి. ఆలయ నిర్వాహకులు కమిటీ సభ్యులు విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.

## తెలుగుదేశం కుట్రతోనే పెన్షన్ల ఆలస్యం : రోజా

నగరి, మే 2 ప్రభాతవార్త:



తెలుగుదేశం కుట్రతోనే వృద్ధులు, దివ్యాంగుల పింఛన్లు ఆలస్యం అవుతున్నాయని మంత్రి రోజా ఆరోపించారు. గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 58 నెలలు లేని కష్టాలు నేడు వృద్ధులు, దివ్యాంగులు ఎదుర్కొంటున్నారన్నారు. చంద్రబాబు వృద్ధులపై కక్ష కట్టి తన సన్నిహితులైన నిమ్మగడ్డ రమేష్, అచ్చెన్నాయుడుతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వలంటీర్లపై పెన్షన్ పంపిణీ నుంచి తొలగించారన్నారు. బ్యాంకుల్లోను, సచివాలయాల్లోను పెన్షన్ ఇచ్చే పరిస్థితి తీసుకువచ్చారన్నారు. 45 డిగ్రీల ఎండలో వృద్ధులు బ్యాంకుల వద్ద పడే అవస్థలు పడడం, అక్కడక్కడా మరణించడం విచారకరమన్నారు.

## వైకాపా మాటలు ప్రజలు నమ్మరు

తిరుపతి హెల్త్, మే 2, ప్రభాతవార్త



గత మున్సిపల్ ఎన్నికలు, పార్లమెంట్ ఉప ఎన్నికలలో వైకాపా అరాచకాలను చూసిన తిరుపతి ప్రజలు ఈ ఎన్నికలలో తిప్పి కొడతారని తెలుగుదేశం నాయకుడు ముబ్బు దేవనారాయణరెడ్డి ( పెద్దబ్బ) అన్నారు. గురువారం ఆయన స్థాని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎన్నికలలో వైకాపా నాయకుల అరాచకాలను తాము అడ్డుకుంటామన్నారు.

## పలువురి మృతికి సంతాపం

శ్రీకాళహస్తి మే 2 ప్రభాతవార్త



పట్టణంలోని ఎన్‌టిఆర్‌నగర్ మున్సి పల్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు పనిచేసిన దావాల. జయరాం బుధవారం మృతి చెందారు. ఆయన మృతికి బొజ్జల. బృందమ్మ ప్రగాడ సానూభూతి తెలిపారు. ఆయన సేవల గురించి కొనియాడారు. ఆయన భౌతికాయానికి నివాళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పట్టణంలోని దేవాలయ కాంట్రాక్టు ఉద్యోగి అద్దంకి శ్రీనివాసుల మృత దేహానికి 32 వ వార్డుకు చెందిన కొమ్మి మునికాంతమ్మ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకురాలని కోరారు.

